
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**




## పెళ్ళి భోజనం

-డా.తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం

"అమ్మా! నాకు పెళ్లి భోజనం చేయాలని వుంది'' సాయంకాలం ఆరుగంటలప్పుడు ముందువైపు వరండాలో కూర్చుని టీ తాగుతుండగా హఠాత్తుగా అంది వాహిని.

"నీకు ఏమేమి తినాలని వుందో చెప్పు. నేను చేసి పెడతాను'' మురిపెంగా కూతురువైపు చూసి అంది పార్వతమ్మ.

వాహిని కాస్త సిగ్గుపడింది.

"అదేంకాదు. ఇంట్లో వండితే ఏంచేతోగానీ పెళ్లిళ్లల్లో వంటవాళ్లు చేస్తే వచ్చే రుచి రాదు'' అంది.

పార్వతమ్మ, భవానీప్రసాద్‌ల పెద్ద కూతురు వాహిని. తెలివైన పిల్ల. ఎమ్‌సెట్‌లో మంచి ర్యాంక్ తెచ్చుకుని బిటెక్‌లో చేరింది. బిటెక్ ఫైనల్ ఇయర్‌లో ఉండగానే అనుకోకుండా మంచి సంబంధం వచ్చి పెళ్లి కుదిరింది. అబ్బాయి వాహినిని తన స్నేహితుడి పెళ్లిలో చూసాడట.

ప్రథమ క్షణంలోనే ప్రేమ అంకురించి వాహిని వివరాలు కనుక్కుని మధ్య

వర్తులతో కబురు పంపించాడు. వున్న ఒక్క కూతుర్ని అంత దూరం అమెరికాకు పంపించేదెలాగన్న ఒక్క దిగులుతప్ప ఆ సంబంధం కాదనడానికి కారణం దొరకలేదు పార్వతమ్మ, భవానీప్రసాద్‌లకు.

పిల్లని మెచ్చి కోరుకుంది అబ్బాయి సౌమిత్రి అయినా అతని అమ్మానాన్నలకు కూడా వాహిని బాగా నచ్చింది.


వాహిని పరీక్షలు కాగానే పెళ్లవడం, అమెరికాకు వెళ్లిపోవడం జరిగింది. ఇదిగో రెండేళ్ల తరువాత పుట్టింటికి వచ్చింది. వచ్చిన వారంలోగానే ఒంట్లో నలతగా ఉందని డాక్టరు దగ్గరకు వెళితే ఆవిడ శుభవార్త చెప్పింది. వాహిని తల్లి కాబోతోంది.

ఏదో నెలసరి ఆలస్యమయింది అనుకుంటున్న వాహిని ఈ వార్తతో ఉక్కిరిబిక్కిరయింది. అక్కడ ఉద్యోగంలో చేరి ఆరునెలలే అయింది. ఇంకో ఏడాది గడిస్తే ఫర్వాలేదు అనుకున్నారు వాళ్లు. కానీ ఈలోగా ఇలా జరగడం ఎదురు చూడనిదే అయినా వాహిని, సౌమిత్రి ఇద్దరూ కూడా సంతోషపడ్డారు.



## సత్యభామ

పాత చిత్రం మిస్సమ్మ తర్వాత వచ్చిన మిస్సమ్మలో డైనమిక్ లేడీబాస్‌గా నటించి అందర్నీ మెప్పించిన అందాలభామ భూమికచావ్లా ఇప్పుడు అలాంటి మరో చిత్రంతో నటించనుంది. భాస్కరభట్ల రవికుమార్ సంభాషణలు అందిస్తున్న సత్యభామ చిత్రంలో శివాజీ కలిసి ఈ భామ నటించనుంది. ఈనాటి సత్యభామ అలనాటి సత్యభామలా తన అందంతో, అభినయంతో అందర్నీ మెప్పిస్తుందని ఆశిద్దాం.




అందుకే వాహిని ఉన్నట్టుండి నాకు పెళ్లిభోజనం తినాలని వుంది అని మనసు పడితే బహు ముచ్చటపడిపోయింది పార్వతమ్మ. కడుపుతో వున్న పిల్ల మొట్టమొదటి కోరిక తీర్చాలని ఆవిడ తహతహలాడడం మొదలుపెట్టింది.

'పోనీ ఇంటికి వంట మనుషులను పిలిపించి నీకేం కావాలో అది చేయిస్తానే' అని కూడా అడిగింది ఆవిడ.

వాహిని నవ్వేసి ' ద్దుగాకవద్దు' అనేసింది.

ఈ సమయంలో నుకోని విధంగా వాళ్ల దూరపు బంధువుల అబ్బాయి పెళ్లి కర్నూలులో వు న్న అమ్మాయితో కుదిరింది. వాళ్లు పదిరోజుల ముందే ఇంటికి వచ్చి పె కి పిలిచి వెళ్లారు. సరే ఈరకంగా కూతురి కోరిక తీరుతుందని తృప్తిపడింది పా ్వతమ్మ.

"ఏదో బీరకాయపీచు బంధుత్వం పేరుతో పిలిచారని ఇంటిల్లిపాదీ వెళ్లడం ఏం బావుంటుంది? నేను రానుగాక రాను. మీరిద్దరూ వెళ్లిరండి" అంటూ మొండికేసింది వాహిని.

"నాకు ఆరోజు సెలవు పెట్టడానికి కుదరదుగానీ మీరిద్దరూ వెళ్లండి" అని తేల్చి చెప్పేసారు భవానీప్రసాద్‌గారు.

"అంతగా ఇంటికి వచ్చి పిలిచి వెళ్లారు. ఉన్న ఊళ్లో పెళ్లి జరుగుతుంటే రాలేదని నొచ్చుకుంటారు వాళ్లు. కానీ నువ్వు రాకపోతే నేనూ వెళ్లను" అనేసింది పార్వతమ్మ.

"నువ్వేమీ మొహమాటపడనక్కర్లేదు. మనమేమీ ఊరికే తినిరాము. భారీగానే పెళ్లికానుక చదివిస్తున్నాము" అని కూడా చెప్పి ఎలాగో వాహినిని ఒప్పించింది.

★★★

ముహూర్తం ఉదయం పదకొండు పదినిముషాలకనీ, విందుభోజనం పన్నెండుగంటలకనీ వేసారు పెళ్లిపత్రికలో. మరీ ముందుగా వెళితే చాలాసేపు ఉండాల్సి వస్తుందని, ముహూర్తం వేళకు వెడదామని అంది వాహిని.

పదిన్నరకు పార్వతమ్మ, వాహినీ పెళ్లిమండపంలో అడుగుపెట్టారు. అప్పటికే ఆ హాల్లో ఉన్న కుర్చీలన్నీ నిండిపోయి ఉన్నాయి. ఎలాగో చోటు చూసుకుని ఇద్దరు కూర్చుంటుండగానే పెళ్లున మేళాలు మ్రోగడం పెళ్లికొడుకు పెళ్లికూతురి తలమీద జీలకర్ర, బెల్లం పెట్టడం జరిగింది. అప్పటికే కూర్చున్న వారిలో సగంమందిదాకా లేచి దూరం నుండే వధూవరుల మీద అక్షతలు విసిరేసి ఒకరొకరుగా భోజనాలశాలవైపు నడవడం మొదలుపెట్టారు.

మరో అరగంట తరువాత మాంగల్యధారణ తంతు ముగిసింది. అంతవరకూ ఓపిక పట్టిన మిగతావారు అందరూ ఒకేసారిగా వివాహవేదికవైపునకు కదిలారు. ఎవరు వేసిన అక్షతలు ఎవరిమీద పడ్డాయోగానీ వచ్చిన పని ముగిసిందన్నట్లు భోజనాలశాలవైపు దారి తీసారు చాలామంది. ఈలోగా పెళ్లికూతురి తల్లిదండ్రులు వేదికమీద నుండి కిందకు దిగి వచ్చి కొద్దిమందిని పలకరించి వెళ్లిపోయారు.

పెళ్లికొడుకు తరఫున వచ్చిన పార్వతమ్మ, వాహిని లేచి వేదికమీదకు వెళ్లి వరుడికి అయిదునూట పదహార్లు చదివించి, అతని తల్లిదండ్రులను పలకరించి వేదిక దిగి వచ్చారు. ఎవరితోనో హడావుడిగా మాట్లాడుతున్న వరుడి తల్లి పనిలో పనిగా "భోజనంచేసి తాంబూలం తీసుకుని వెళ్లండి" అని యాంత్రికంగా చెప్పి మళ్లీ తన హడావుడిలో పడింది.

"భోజనం చేసి వెళదాం" అంటూ కూతురి జవాబుకోసం ఎదురు చూడకుండా అటువైపు నడిచింది పార్వతమ్మ.

భోజనశాలంతా అక్కడక్కడ గుంపులుగా నిలబడి ఒక చేత్తో పళ్లెం పట్టుకుని, మరో చేత్తో తింటున్న జనంతో మొదటిసారి తెచ్చుకున్న పదార్థాలు తినడం ముగించి మరోమారు స్టాల్స్‌వైపు వెళ్తున్నవారితో సంతలాగా ఉంది.

ఒకవైపు రకరకాల కూరగాయ ముక్కలు, అప్పడాలు వడియాలు, ఊరగాయలు వంటివి పెట్టిన స్టాల్ ఉంది. అంత పెద్ద హాల్లో ఆ మూల ఒకటి, ఈ మూలన ఒకటి, మిగతా ఆహార పదార్థాలు అమర్చిన స్టాల్స్ ఉన్నాయి. బయటకు వెళ్లే దారిలో గులాబ్‌జామ్, ఐస్‌క్రీమ్ వంటి తీపి పదార్థాలు పెట్టిన స్టాల్ ఉంది. దాని పక్కనే అరటిపళ్లు, కిళ్లీలు కూడా అమర్చారు. భోజనం ముగించిన వాళ్లు ఎంగిలి పళ్లేలు ఎక్కడపడితే అక్కడ గుట్టలుగా పడేస్తున్నారు. ఆ పళ్లాలు తీసుకువెళ్లిన పనిమనుషులు ఒక తొట్టిలోని నీటిలో ఒకసారి ముంచి మరో తొట్టిలో ఇంకోసారి ముంచి తీసి మళ్లీ బల్లలమీద పేరుస్తున్నారు.

పార్వతమ్మ తనొక ప్లేటు తీసుకుని వాహినికి ఒకటి అందించింది. తన పర్సులో ఉన్న కొత్త రుమాలు తీసి తడిగా ఉన్న పళ్లెం బాగా తుడిచింది వాహిని. పళ్లెం చేతిలో పట్టుకుని బిచ్చగాళ్లలా స్టాల్స్‌లో పెట్టిన పదార్థాలు వడ్డించే వాళ్లముందుకు క్యూలో తోసుకుని వెళ్లి నిలబడితే చూసి చూసి కాస్త కాస్త విదిలిస్తున్నారు వాళ్లు.

ఒక మిరపకాయ బజ్జీ, అర్థ రుమాల్ రోటీ, స్పూన్‌కూర, అర్థగరిట బిరియానీ పళ్లెంలో వేసాక ఒకపక్కకు నిలబడ్డారు పార్వతమ్మ, వాహిని. ఏదో తిన్నామనిపించి "ఇక పెరుగన్నం వద్దులేమ్మా" అంటూ ప్లేట్‌ని పక్కగా వున్న బుట్టలో వేసేసి చేయి కడుక్కుంది వాహిని.

"పోనీ ఐస్‌క్రీమ్ తిందువుగానీ పద" అంటూ ఆ వైపు నడిచింది పార్వతమ్మ.

ఒక స్పూన్ ఐస్‌క్రీమ్‌లో ఒక చిన్న గులాబ్‌జామ్ వేసి అయిష్టంగా అందించారు అక్కడున్న పనివాళ్లు. ఆ కప్పులు కూడా నీళ్లు తాగి పడేసిన ప్లాస్టిక్ గ్లాసుల బుట్టల్లో పారేసారు.

"ఇక వెడదామమ్మా" అంటూ బయటకు దారి తీసింది వాహిని.

బయట గుమ్మం దగ్గర వధూవరుల తరఫున ఇద్దరు నిలబడి వెళ్తున్నవారికి చెరో ప్లాస్టిక్ డబ్బా ఇచ్చి పంపుతున్నారు. లోపలి హాల్లోకి తొంగి చూసిన వాహినికి భోజనం ముగించిన వాళ్లు వధూవరులకు కానుకలు చదివించడం కోసం త్రోసుకుంటూ వెళ్లి పేర్లు రాయించుకుని డబ్బు, వస్తువులు అందించడం కనబడి గుండెమీద చేయి వేసుకుని "అమ్మో! మనం తిన్నగా అప్పుడే వెళ్లి పెళ్లికానుక చదివించడం మంచి పని అయింది. లేకపోతే ఈ క్యూలో ఇంకో గంట నిలబడవలసివచ్చేది" అంది.

ఆ రోజు సాయంత్రం భర్తతో "పెళ్లి భోజనం తినాలని వుంది అన్న మీ కూతురు అసలేమీ తినలేదు ప్రొద్దున్న" అంది పార్వతమ్మ.

"అది పెళ్లి భోజనమా? ఇంటికొచ్చాక పొద్దున్న టిఫిన్ కోసం చేస్తే మిగిలిన ఉప్మాలో పెరుగు వేసుకుని తిన్నాక ఆకలి తీరింది" అంది వాహిని.

***

మరో నాలుగురోజుల తరువాత భవానీప్రసాద్ కొలీగ్ కూతురి పెళ్లికి వెళ్లాల్సి వచ్చింది వాళ్లంతా. పెళ్లి ఎక్కడో ఒంగోలులో జరగడంవలన తనకు కావలసిన వారికోసం కర్నూల్లో తమ తరఫున రిసెప్షన్ ఏర్పాటుచేసి పిలిచారు. చాలాకాలంగా పరిచయం ఉన్నవారు కావడాన కాదనలేక వాహిని కూడా తల్లిదండ్రులతో వెళ్లాల్సి వచ్చింది.

చెవులు పగిలిపోయేటట్లుగావున్న సినిమా పాటల కచేరీ అరగంట విన్నాక వేదికమీదకువచ్చి కూర్చున్న వధూవరులకు క్యూలో అరగంట ఓపిగ్గా వెళ్లి కానుక చదివించి భోజనాలకు నడిచారు ముగ్గురూ. రిసెప్షన్ జరుగుతున్నది ఒక పెద్ద హోటల్ ఫంక్షన్ హాల్లో.


ఆ హాలుకి ఆనుకుని వున్న పొడుగాటి మరో హాల్లో ఒకవైపు వెజిటేరియన్స్‌కి, మరోవైపున నాన్‌వెజిటేరియన్స్‌కి భోజన పదార్థాలు స్టాల్స్‌లో ఏర్పాటు చేసారు. రెండురకాల వాసనలు కలగాపులగమై వాహినికి కడుపులో వికారంగా అనిపించి ఏమీ తినకుండానే బయటకు వచ్చేసింది. ఇంటికొచ్చాక అన్నం వండి నిమ్మకాయ ఊరగాయవేసి భోజనం పెట్టింది పార్వతమ్మ వాహినికి.

***

ఇండియాలో వున్న నెలరోజుల్లో ముచ్చటగా మూడోసారి మరో పెళ్లికి వెళ్లాల్సి వచ్చింది వాహిని. పెళ్లి కర్నూల్లో కాదు, ద్రోణాచలంలో గుడిలో పెట్టుకున్నారు.


కార్లో వెడితే గంట ప్రయాణం. కాదనడానికి వీలులేని పరిస్థితి. కారణం పెళ్లికి పిలిచిన వాళ్లు వాహిని అత్తవారింటివైపు దూరపు బంధువులు. ఈసారి ముందు జాగ్రత్తపడి బయల్దేరేముందు ఇంట్లో వాహినికి వంట చేసి పెట్టి వచ్చింది పార్వతమ్మ. పదింటికి ముహూర్తం, పన్నెండింటికి భోజనాలు.

గుడిముందు పందిళ్ళు వేసి పెళ్లి చేయడం చాలా నచ్చింది వాహినికి.



## అందాలవిందు

ఇప్పటికింకా నా వయస్సు ఇంకా పదహారే అంటూ కుర్రకారుని గిలిగింతలు పెట్టిన ముమైత్‌ఖాన్ గుర్తుందా? ఇప్పటికే 143, ఛత్రపతి, సామాన్యుడు, ఎవడైతే నాకేంటి? వంటి చిత్రాల్లో ఐటెం నెంబర్ సాంగ్స్‌లో నటించి మెప్పించిన ముమైత్ ఇప్పుడు హరికృష్ణ చిత్రం స్వామిలో నటిస్తోంది. కేవలం ఐటెం సాంగ్స్‌కే పరిమితం కాకుండా తాను క్యారెక్టర్ ఆర్టిస్టుగా కూడా పనికొస్తానంటోంది.



జనం కూడా మరీ ఎక్కువగా లేరు.

"వీళ్లు మనలాగే భోజనాలకి కాంట్రాక్ట్‌కి ఇవ్వకుండా సరుకులు తెప్పించి వంటవాళ్లను పెట్టి తామే చేయిస్తున్నారుట" ఎవరో చెప్పిన విషయం కూతురి చెవిన వేసింది పార్వతమ్మ. వాహిని పెళ్లిలో అందరికీ అరిటాకులో భోజనాలు పెట్టారు.

పెళ్లి తంతు పూర్తయ్యేవరకు భోజనం వడ్డించడం మొదలుపెట్టలేదు. పక్కనే మరో పందిరి కింద బల్లలు, కుర్చీలు వేసి, బల్లలమీద అరిటాకులు పరిచాక పెళ్లికి వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టారు. వంటవారితోపాటు ఇంటివారు కూడా కొంతమంది వడ్డనకు దిగారు. రెండు కూరలు, పప్పు, పెరుగుపచ్చడి, లడ్డు, జాంగ్రీ, మసాలావడలు, పులిహోర, పూర్ణంబూరెలు అన్నీ ఆకునిండా వడ్డించాక నెయ్యి కూడా వడ్డించారు.

"అందరూ నిదానంగా తినండి. కాస్త ఆలస్యమయింది. ఏమీ అనుకోకండి" అంటూ ఒక్కొక్క వరుసలో కూర్చున్న వారి దగ్గరకు వచ్చి పెద్దలు చెప్పి వెళ్లారు. తింటున్నవారు అడిగే అవసరం లేకుండానే ఒకటికి రెండుసార్లు పదార్థాలను కొసరి కొసరి వడ్డించారు. పెరుగు వడ్డించాక ఊరగాయ, పచ్చడి లాంటివి మరోమారు తీసుకువచ్చి వేసారు. చల్లని మంచినీళ్లు మళ్లీ మళ్లీ తెచ్చి గ్లాసుల్లో పోసారు.

భోజనాలు అయిపోవస్తుండగా పెళ్లికొడుకు తల్లి పెద్ద పళ్లెంలో తాంబూలం పేకెట్లు తీసుకువచ్చి ఒక్కొక్కరికీ అందించింది. పార్వతమ్మను, వాహినిని లోపలకు పిలిచి చీర, జాకెట్టు పెట్టారు.

పెళ్లివారి వద్ద సెలవు తీసుకుని కార్లో ఇంటికి బయల్దేరారు భవానీప్రసాద్, పార్వతమ్మ, వాహిని. భుక్తాయాసంతో అయిదు నిముషాల్లో నిద్రలోకి జారుకుంది వాహిని.

కారు ఇంటిముందు ఆగాక కూతుర్ని తట్టిలేపింది పార్వతమ్మ. అందరూ లోపలకు వచ్చాక కూతుర్ని అడిగింది ఆవిడ "కాస్త పెరుగన్నం కలిపి తెమ్మంటావా వాహినీ? సరిగ్గా భోజనం చేసావా?" అని.

"అమ్మో! మంచినీళ్లు తాగడానికి కూడా కడుపులో చోటులేదమ్మా. ఇవ్వాళ నిజమైన పెళ్లి భోజనం చేసాను" నవ్వేసి అంది వాహిని.

ఇంతలో వీధిలో నుండి భిక్షగాడి కేక వినబడింది "అమ్మా! ఇంత అన్నం వుంటే వేయండమ్మా. రెండురోజుల నుండి తిండిలేదు" అని.

"ఉండు బాబూ వస్తున్నా" అంటూ లోపలకు వెళ్లిన వాహిని ప్లేట్లో విస్తరి పెట్టి అందులో అన్నం, కూర, పప్పు అన్నీ వడ్డించి తీసుకెళ్లి బయట గేటు లోపలివైపు విస్తరి తీసి పెట్టి "ఇక్కడే తినేసి పో తాతా" అంది.

అతను ఆవురావురుమంటూ తినేసాడు. మళ్లీ అన్నంవేసి మజ్జిగ పోసి గ్లాసులో నీళ్లు తీసుకువచ్చి ఇచ్చింది.

అదీ తినేసాడు ముసలాయన.

"మరి కాస్త అన్నం పెట్టమంటావా తాతా?" అనడిగింది.

"చాలమ్మా...కడుపు నిండిపోయింది. పిల్లాపాపలతో ఉండు తల్లీ" అనేసి వెళ్లిపోయాడతను.

లోపలికి వచ్చిన వాహినితో అంది పార్వతమ్మ.

"అందుకేనమ్మా అన్నారు అన్ని దానములలో అన్నదానము శ్రేష్ఠమైనదని. మనిషికి ధన, కనక, వస్తు వాహనాలు ఎన్ని ఉన్నా ఇంకా కావాలనే ఆశ వుంటుంది. కానీ ఒక మనిషికి తృప్తిగా, కడుపునిండా భోజనం పెట్టాక అమృతం తెచ్చి ఇచ్చినా "ఇక చాలు" అనేస్తాడు. ఇంటికి పిలిచిన అతిధి అభ్యాగతులకు ఆదరంగా అన్నం పెట్టడం మన సాంప్రదాయం. అందుకే పెళ్లిళ్లల్లో, పేరంటాలలో నలుగురిని పిలిచి అన్నం పెట్టడం, తృప్తిగా తిని మన సారా దీవించి వెళ్లాలని. మనకు ఫ్యాషన్లు ముదిరి బఫే పద్ధతి వచ్చి పిలిచిన వాళ్లెవరో, తినే వాళ్లెవరో అనేట్టు తయారయింది. ఇక పెట్టేవాళ్లు కాంట్రాక్ట్‌కి తీసుకుని వండి పెడతారు కనుక వాళ్ల పొదుపు, లాభం చూసుకోవడం సహజం. రకరకాల వంటల పేర్లతో హంగులు ఎక్కువై మంది మెండై మర్యాద మన్ననలకు చోటులేకుండా పోయింది" అంది పార్వతమ్మ.

"నిజమేనమ్మా. ఆప్యాయతలకన్నా ఆర్భాటాలకు ప్రాముఖ్యం పెరిగింది మరి" అంది వాహిని ఆవులిస్తూ.

పార్వతమ్మ లోపలకు వెళ్లి పెళ్లివాళ్లు తాంబూలంగా ఇచ్చిన తమలపాకులు, వక్కపొడి తీసుకువచ్చింది.

"అమ్మలూ! ఈ తాంబూలం వేసుకుంటావా? కడుపులో కాస్త తేలిగ్గా వుంటుంది" అంది వాహినితో.

భుక్తాయాసంతో అప్పుడే నిద్రలోకి జారుకున్న వాహిని బదులు పలుకలేదు.

ప్రశాంతంగా నిద్రపోతున్న కూతుర్ని చూసి మురిపెంగా నవ్వుకుని తానూ నడుము వాల్చింది పార్వతమ్మ.

★

## మత సామరస్యం కోసం...

బ్రిస్టల్‌లో సెయింట్ అన్నీస్ ఇన్ఫెంట్ స్కూల్లో 200మంది పిల్లలు క్రిస్మస్ పండుగ జరుపుకుంటుంటే ఏడు సంవత్సరాల వికలాంగ విద్యార్థి వాకర్‌ని ఆ వేడుకల్లో పాల్గొననివ్వలేదుట. కర్మసిద్ధాంతాన్ని అనుసరించే హిందూ పండుగలమీద నమ్మకంలేని వాకర్ పేరెంట్స్ ఆ కుర్రాడ్ని అక్టోబర్‌లో దీపావళి పండుగ వేడుకల్లో పాల్గొననివ్వలేదని ఇప్పుడిలా చేసారుట. తన కొడుకునిలా నలుగురిలో చిన్నబుచ్చినందుకు కన్నీళ్లు పెట్టిన అతని తల్లి ఏమీ తెలియని పిల్లాడిమీద పెద్దల నమ్మకాలు రుద్దడం అన్యాయమని ప్రతిఘటించింది. కానీ మత సామరస్యంతో అందరి పండుగ వేడుకల్లో పాల్గొనగల విశాల దృక్పథం పిల్లలకు కలగాలనే తాము ఇంత కఠినంగా ఉన్నామంటున్నారు స్కూలువాళ్లు. ఆ స్కూల్లో అసలు ఏ హిందూ విద్యార్థి లేకపోవడం కొసమెరుపు.

## పాప్‌కార్న్ కథ

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో తగినంత పంచదార దొరికేది కాదు. అంతవరకూ సినిమాహాళ్లల్లో కేండీని సప్లయ్ చేసేవాళ్లకి దానిని తయారు చేయడం కష్టమైంది. కొందరు సినిమా హాళ్ల యజమానులు మార్పు కోసం పాప్‌కార్న్‌ని సప్లయ్ చేసారు. చిత్రంగా అది అందరికీ అలవాటైంది. ఇప్పుడు ప్రపంచంలో సినిమా హాళ్లల్లో పాప్‌కార్న్ మెయిన్ అయిటమ్ అయిపోయింది.

-తటవర్తి

